# పత్రికా ప్రకటన

**తేది: 12.07.2023**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) ఆధ్వర్యంలో వర్సిటీలోని అధ్యాపక సిబ్బందికి "నూతన జాతీయ విద్యా విధానం - 2020" అమలుపై ప్రత్యేక ఓరియెంటేషన్ లెక్చర్‌ను నిర్వహించారు. వర్సిటీలోని ఎమెనో సెమినారు హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, విశిష్ట అతిథిగా రాయలసీమ యూనివర్సిటీ మాజీ వైస్-ఛాన్సలర్, యునివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ యుజిసి-హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ఆచార్య వై.నరసింహులు, గౌరవ అతిథులుగా వర్సిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, అధ్యక్షులుగా వర్సిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, ప్రత్యేక అతిథిగా వర్సిటీ న్యాక్ కో-ఆర్డినేటర్ ఆచార్య ఎం.ఎన్.వెంకటేషులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆచార్య వై.నరసింహులు మాట్లాడుతూ... భారతదేశం అత్యంత యువత కలిగిన దేశమని.. అనేక దేవాల్ఖులలో మనవారు అనేక ఉన్నత స్థానాలను అలంకరించారని తెలుపుతూ.. రాబోవు తరాల వారికి అనుకూలమైన విద్యా వ్యవస్థను నిర్దేశించేది నూతన జాతీయ విద్యా విధానం - 2020 అని తెలియజేవారు. అందుకు తగినట్లుగా ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కోవిడ్ కష్టకాలంలో ఉపాధ్యాయులు అంతర్జాలం సహాయంతో, స్మార్ట్ ఫోన్ల వినియోగంతో విద్యా బోధనలు ఎలాగైతే చేశారో.. రాబోవు తరాలు ఉపాధిని పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులలో పెంపొందించేందుకు డైరెక్ట్ టీచింగ్ మరియు ఆన్‌లైన్ టీచింగ్ చేసే ప్రక్రియలో బ్లెండింగ్ లెర్నింగ్ మాధ్యమాన్ని ఎంచుకోవాలని సూచించారు. అంతర్జాల వ్యవస్థ ప్రస్తుత తరాన్ని తరగతి గదిగే పరిమితం చేయకుండా వారు ఉత్సహంగా పాఠ్యాంశాలు నేర్చుకోవడంతో పాటు ఎక్కువకాలం గుర్తించుకుని రాబోవు కాలానికి ఉపాధి మార్గాలను ఎంచుకునే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను మన కరికులంలో పొందుపర్చుకోవాలని సూచించారు. కోవిడ్‌కి ముందు సాదారన ఫోన్ల వాడకం తగ్గి ఎక్కువ శాతం స్మార్ట్ ఫోన్లను ఎలాగైతే వాడటం నేర్చుకున్నామో అదేవిధంగా ఉపాధ్యాయులు కొత్త విధానాలలో బోధించడం వలనే విద్యార్థులు ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారని, వారికి స్వేచ్ఛ, సబ్జెక్టు ఎంపిక చేసుకునే అవకావం ఇవ్వటం వలన వారిలో మేధస్సు పెంపొందించుకోవచ్చని తెలిపారు. సాంప్రదాయబద్ధమైన డిగ్రీలతో పాటు, నిరంతరం నేర్చుకునేందుకు వీలున్న ఆన్‌లైన్ కోర్సులని కూడా ఈ సంప్రదాయ డిగ్రీలతో సమానంగా పరిగణించబడటం వలన రాబోవు రోజుల్లో విద్యా వ్యవస్థలని సమూలంగా తుడిచిపెట్టకుపోయే ప్రమాదం ఉందన్నారు. కావున విద్యార్థులకు కావాల్సిన నాణ్యమైన విద్యను అందించే ఆలోచనలు ఉపాధ్యాయులు చేస్తేనే మనగలుగుతామని తెలిపారు. జాతీయ విద్యా విధానం-2020 గురించి విపులంగా అనేక సంబంధిత విషయాలను గురించి తెలియజేశారు.

వర్సిటీ వీసీ ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... 21వ శతాబ్దం వేగంగా పరిగెడుతోందని.. మన బోధనలు, విద్యా విధానాలు ఎలా ఉన్నాయో గమనించి.. వాటి వైపు పరుగులు తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా బోధనా పద్ధతులను ప్రతి ఒక్క అధ్యాపకుడు మార్చుకోవాలని సూచించారు.

రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... నూతన జాతీయ విద్యావిధానంలో ఉన్నత విద్యలో ఒక సంవత్సరం అధ్యయనం పూర్తి చేసిన తర్వాత ఒక సర్టిఫికేట్, రెండు సంవత్సరాలు చదువు పూర్తయిన తర్వాత డిప్లొమా సర్టిఫికేట్, మూడు సంవత్సరాలు ప్రోగ్రామ్ పూర్తైన తర్వాత బ్యాచిలర్ డిగ్రీ సర్టిఫికేట్, నాలుగు సంవత్సరాలు పూర్తైన తరువాత మల్టీడిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీలను అందించడం జరుగుతుందన్నారు. ఎన్ఈపీ–2020 ద్వారా భారతదేశ విద్యా విధానంలో అనేక మార్పులు చెందాయని తెలిపారు. 2030 నాటికి భారతదేశ విద్యా వ్యవస్థను మార్చాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ భారత ప్రభుత్వం నరేంద్ర మోడి నాయకత్వంలో ఒక డాక్యుమెంట్‌ను తయారు చేసిందన్నారు. ఇంతకుముందు ఎన్నో డాక్యుమెంట్లు వచ్చినా ప్రస్తుతం తీసుకువచ్చిన ఎడ్యుకేషన్ పాలసీ చాలా గొప్పది.. విద్యా వ్యవస్థపై చాలా ప్రభావం చూపుతుందన్నారు. ఉపాధ్యాయుడు ప్రతి ఒక్కరూ ఈ కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డాక్యుమెంట్‌ను తప్పక చదవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల్ని ద్రావిడ వర్సిటీలో గత 20 సంవత్సరాలుగా అమలు పరుస్తోందని చెప్పుకోవడంలో సంతోషిస్తున్నాని అన్నారు.

అనంతరం వర్సిటీ అధ్యాపకులు అడిగిన ప్రశ్నలకు ఆచార్య వై.నరసింహులు తనదైన శైలిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఐక్యూఏసీ కన్వీనర్ ఆచార్య కె.శ్యామల, కో–కన్వీనర్లు డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, డా.జయలలిత, అసిస్టెంట్ డైరెక్టర్ బి.ఎన్.కళావతితో పాటు వర్సిటీ ఆచార్యులు, సహ ఆచార్యులు, సహాయ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


of. Lokanatha Valluru
Prof. M.N. Venkatesha




AQUAFINA




Prof. K. Shyamala
Prof. T. Anuradha


Prof. Lokanatha Valluru


K. Shyamala
Prof. T. Anuradha
Prof. Tummala Ramakrishna


Prof. K. Shyamala
Prof. T. Anuradha
Prof. Tummala Ramakrishna
Prof. Y. Narasimhulu

